- పరిశ్రమలు-వాణిజ్యం- 3898
- ప్రణాళిక శాఖ- 3863
- ఉన్నత విద్య- 3643
- మైనారిటీ సంక్షేమ శాఖ- 3591
- మహిళ, శిశు, వికలాంగుల సంక్షేమం- 2862
- న్యాయశాఖ- 2453
- రెవెన్యూ- 2369
- పశుసంవర్ధక-మత్స్య శాఖ- 1674
- యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ- 1411
- సాధారణ పరిపాలన శాఖ- 1112
- పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ- 1023
- కార్మిక ఉపాధి కల్పన- 900
- ఐటీ- 774
- శాసనసభ వ్యవహారాలు- 255

nipuna
Every Wednesday Free Supplement
05.
26 మార్చి 2025
పేజీలు 8

# తెలంగాణ ఆర్థిక సర్వే- 2025

- దేశ జనాభా పరంగా తెలంగాణ రాష్ట్రం 12వ స్థానంలో (2011 జనాభా లెక్కల ప్రకారం 350.04 లక్షలు) దేశ విస్తీర్ణ పరంగా 11వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో గోదావరి పరీవాహక ప్రాంతం 79 శాతం, కృష్ణా నది పరీవాహక ప్రాంతం 69 శాతం ఉంది.
- రాష్ట్రంలో 621 మండలాలు, 12,941 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

**స్థూల ఆర్థిక ధోరణులు**

- 2024-25 ఆర్థిక సంవత్సరం రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) ముందస్తు అంచనా ప్రకారం ప్రస్తుత ధరల వద్ద రూ.16,12,579 కోట్లు గాను, వృద్ధి రేటు 10.1 శాతంగా నమోదయ్యింది. దేశంలో స్థూల దేశీయోత్పత్తి రూ. 3,31,03,215 కోట్లు, వృద్ధి రేటు 9.9 శాతంగా అంచనా వేశారు.
- 2024-25లో రాష్ట్ర తలసరి ఆదాయం ముందస్తు అంచనా ప్రకారం ప్రస్తుత ధరల వద్ద 3,79,751 ఉండగా, 9.6 శాతం వృద్ధి రేటు అంచనా వేశారు.
- రాష్ట్ర ప్రాథమిక రంగం స్థూల రాష్ట్ర విలువ జోడింపు (GSVA)లో 17.3% వాటా ఉంది. ఈ రంగం జీఎస్‌వీఏ రూ. 2,56,498 కోట్లుగా అంచనా వేశారు. ప్రాథమిక రంగం వద్ద వృద్ధి రేటు 5.5 శాతంగా నమోదయ్యింది.
- రాష్ట్రంలో ద్వితీయ రంగం 7.6% వృద్ధి రేటు నమోదు కాగా, దేశ ద్వితీయ రంగం 6.6% వృద్ధి రేటు నమోదయ్యింది. రాష్ట్ర వృద్ధి రేటు 1 శాతం ఎక్కువగా నమోదయ్యింది.
- రాష్ట్రంలో తృతీయ రంగం 11.9% వృద్ధి రేటు నమోదు కాగా, దేశ తృతీయ రంగం 10.7% వృద్ధి రేటు నమోదయ్యింది. రాష్ట్ర వృద్ధి రేటు 1.2% ఎక్కువగా నమోదైంది.
- 2023-24లో రాష్ట్రంలో ప్రాథమిక రంగం ద్వారా 42.7%, ద్వితీయ రంగం ద్వారా 22.5%, తృతీయ రంగంలో 34.8% ఉపాధి పొందుతున్నారు.

**ప్రభుత్వ విత్తం**

- 2024-25లో రాష్ట్ర సొంత పన్ను రాబడిలో, ఇతర రాష్ట్రాల కంటే అత్యధిక వాటాను కలిగి ఉంది. 2024, ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు రాష్ట్ర సొంత పన్నుల వాటా 88% కలిగి ఉంది.
- 2024, ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు రాష్ట్ర సొంత పన్ను ఆదాయం రూ. 86,133 కోట్లు. దీనిలో ప్రధానంగా రాష్ట్ర వస్తు సేవల పన్నుల (SGST) రాబడి రూ. 31,509 కోట్లు కాగా అమ్మకపు పన్ను నుంచి ఆదాయం రూ. 24,041 కోట్లు లభించాయి.

**వ్యవసాయ రంగం**

- రాష్ట్రంలో 2023-24 బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ. 29,834 కోట్లు కేటాయించగా, 2024-25లో రూ. 51,463 కోట్లు కేటాయించారు. రాష్ట్రం తన మొత్తం వ్యయంలో 20.2% వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయించింది. ఇది ఇతర రాష్ట్రాలు సగటున కేటాయించిన 5.9% కంటే దాదాపు 4 రెట్లు ఎక్కువ.
- 2024-25లో ప్రస్తుత ధరల ప్రకారం, ముందస్తు అంచనా ప్రకారం రాష్ట్ర వ్యవసాయం అనుబంధ రంగాల జీఎస్‌వీఏ విలువ రూ. 2,22,308 కోట్లు.
- రైతు బీమా పథకం ద్వారా దురదృష్టకర పరిస్థితులను ఎదుర్కొంటున్న వ్యవసాయ కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పిస్తుంది. రైతు భరోసా పథకం ద్వారా ప్రభుత్వం అర్హత కలిగిన రైతులకు వ్యవసాయ పెట్టుబడి మద్దతుగా ప్రతి సీజన్‌లో ఎకరానికి రూ. 6,000 అందిస్తుంది. అదనంగా రుణభారాన్ని తగ్గించడానికి రాష్ట్రంలోని అన్ని రైతు కుటుంబాలకు రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసింది. ఈ రుణమాఫీ ద్వారా 25.35 లక్షల మంది రైతులకు రూ. 20,617 కోట్లు పంపిణీ చేశారు.

**పరిశ్రమలు**

- 2024-25లో ప్రస్తుత ధరల ప్రకారం, ముందస్తు అంచనా ప్రకారం రాష్ట్ర పారిశ్రామిక రంగం జీఎస్‌వీఏ రూ. 2,77,270 కోట్లుగా నమోదయ్యింది. మొత్తం జీఎస్‌వీఏలో ఈ రంగం 18.70 శాతం వాటాను కలిగి ఉంది.
- పరిశ్రమల రంగంలో ఉపరంగాలు అయిన తయారీ రంగం 47.60%, నిర్మాణరంగం 29.07% వాటా కలిగి ఉన్నాయి.
- పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2023-24 ప్రకారం పారిశ్రామిక రంగంలో ఉపాధి పొందుతున్న వారి శాతం 22.75. ఈ రంగంలో మహిళా కార్మికులు 23.06%, పురుష కార్మికుల 22.55% గా నమోదయ్యారు. అంటే ఈ రంగంలో మహిళా కార్మికులు ఉన్నారు. లింగ సమానత్వంలో ఒక మైలురాయిని సాధించారు.
- రాష్ట్రంలో లైఫ్‌సైన్సెస్ రంగం గత 14 నెలల్లో 150కి పైగా ప్రాజెక్టుల నుంచి రూ. 40,000 కోట్లకు పైగా పెట్టుబడులను సేకరించింది. దీనివల్ల 51,000 ప్రత్యక్ష ఉద్యోగాలు, 1,50,000 మంది పరోక్ష ఉద్యోగాలు లభించాయి.
- 2025, జనవరిలో దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించింది. వీటి ద్వారా 49,500 కంటే ఎక్కువ ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు.
- తెలంగాణ మొత్తం వస్తువుల ఎగుమతులు 2024, ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు రూ. 1,00,268 కోట్లుగా అంచనా వేశారు.
- యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, పరిశ్రమ-విద్యా అంతరాలను తగ్గించడానికి, ఉపాధి సామర్థ్యాన్ని పెంచడానికి అప్‌గ్రేడ్ చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటయ్యాయి.

**సేవా రంగం**

- 2024-25లో ప్రస్తుత ధరల ప్రకారం ముందస్తు అంచనా ప్రకారం సేవా రంగం జీఎస్‌వీపీ రూ. 9,83,529 కోట్లు గాను, వృద్ధి రేటు 11.9 శాతంగా నమోదయ్యింది.
- మొత్తం జీఎస్‌వీపీలో సేవా రంగం 66.3 శాతం వాటాను కలిగి ఉంది.
- తెలంగాణ సేవా రంగంలో ఉపరంగం అయిన రియల్ ఎస్టేట్, నివాస గృహాల యాజమాన్యం, ప్రొఫెషనల్ సేవల వాటా 24.9 శాతంగా, తరువాత వాణిజ్యం, మరమ్మతు, హోటల్స్, రెస్టారెంట్ల వాటా 18.2 శాతం, రవాణా, నిల్వ, కమ్యూనికేషన్, ప్రసారానికి సంబంధించిన వాటా 7.5 శాతంగా నమోదైంది.
- పీరియాడికల్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) ప్రకారం 2023, జులై-2024, జూన్‌లో సేవా రంగం మొత్తం శ్రామిక శక్తి 34.8 శాతం. దీనిలో మహిళా శ్రామిక శక్తి 23.9 శాతంగా, పురుషులు 41.5 శాతం మంది ఉపాధి పొందుతున్నారు.
- 2025, జనవరి దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో తెలంగాణ రాష్ట్రం రూ. 1,78,950 కోట్ల విలువైన పెట్టుబడులను సేకరించింది. దీనిలో సేవా రంగం ద్వారా రూ. 1,04,900 కోట్లు సేకరించారు.

**మౌలిక సదుపాయాలు**

- రాష్ట్రంలో కాంట్రాక్ట్ విద్యుత్ సామర్థ్యం 26,212 మెగావాట్లు. దీనిలో థర్మల్ విద్యుత్ 14,602 మెగావాట్లు, పునరుత్పాదక (జలవిద్యుత్) 11,399 మెగావాట్లు, అణుశక్తి 211 మెగావాట్ల సామర్థ్యం ఉంది (2025, జనవరి నాటికి).
- రాష్ట్రంలో 127.57 లక్షల ఎకరాలకు నీటిపారుదల సాగర్యాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో 96.64 లక్షల ఎకరాలు (75.76 శాతం) భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల కింద, 25.71 లక్షల ఎకరాలు (20.15 శాతం) చిన్న నీటిపారుదల కింద ఉన్నాయి.
- రాష్ట్రంలో మొత్తం రోడ్డు నెట్‌వర్క్ 1,11,755.56 కి.మీ కలిగి ఉంది. దీనిలో అత్యధిక పొడవైన రోడ్డు నెట్‌వర్క్ రంగారెడ్డి జిల్లాలో 7,932.14 కి.మీ, తరువాత నల్లగొండ జిల్లాలో 7,766.92 కి.మీ రోడ్డు నెట్‌వర్క్ కలదు.
- రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ప్రాజెక్ట్ విస్తీర్ణం 361.52 కి.మీ. ఉత్తర ప్రాంతంలో 161.52 కి.మీ, దక్షిణ ప్రాంతంలో 200 కి.మీ రోడ్డు నెట్‌వర్క్ ఉంది.
- రాష్ట్రంలో మొత్తం వాహనాల సంఖ్య 1.71 కోట్లు. 2024, డిసెంబర్ నాటికి నమోదైన వాహనాల్లో అత్యధికంగా మోటార్ సైకిళ్లు (73.52 శాతం) ఉన్నాయి.
- టీజీఎస్ ఆర్టీసీలో 9,417 బస్సులు ఉన్నాయి. రోజుకు 32.75 లక్షల కి.మీ ప్రయాణిస్తాయి. 59.84 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తుంది.
- 2025, జనవరి 31 నాటికి రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సులు 398 ఉన్నాయి. రాబోయే నెలల్లో 602 అదనపు ఎలక్ట్రిక్ బస్సులను తీసుకోవాలని ప్రణాళిక వేస్తున్నారు.
- తెలంగాణలో 6 కొత్త విమానాశ్రయాలను అభివృద్ధి చేస్తుంది. దీనిలో నిజామాబాద్, మహబూబ్‌నగర్, భద్రాద్రి కొత్తగూడెంలో 3 గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు, వరంగల్ ఆదిలాబాద్, పెద్దపల్లిలో 3 బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టులు ఉన్నాయి.
- రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 72 దేశీయ, 20 అంతర్జాతీయ గమ్యస్థానాలకు అనుసంధానిస్తుంది. 2024 ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్య ప్రయాణికుల రవాణా సంవత్సరానికి 14.56 శాతం పెరిగి 18.69 మిలియన్లకు చేరుకుంది.
- 2024, సెప్టెంబర్ నాటికి తెలంగాణలో మొత్తం టెలిఫోన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 41.94 మిలియన్లు ఉంది. వీరిలో 96.38 శాతం వైర్‌లెస్ వినియోగదారులు (40.42 మిలియన్లు), 3.62 శాతం వైర్‌లైన్ వినియోగదారులు (1.52 మిలియన్లు) ఉన్నారు.

**ఆరోగ్యం, సంక్షేమం**

- రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఆరోగ్య బీమా పరిమితిని ఏడాదికి 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచారు. ఈ ఏడాది 163 కొత్త అధునాతన వైద్య విధానాలను ప్రవేశ పెట్టారు. మొత్తం 1835 అధునాతన వైద్య సౌకర్యాలు అందుతున్నాయి.
- 2025, జనవరి నాటికి మొత్తం 2,92,667 మంది లబ్ధిదారులు ఆరోగ్యశ్రీ కింద ప్రయోజనాలను పొందారు. దీనికోసం రూ. 1250 కోట్లు కేటాయించారు.
- 2024-25లో 8 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభించారు. మొత్తం కాలేజీల సంఖ్య 35కు, ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 4090కి పెరిగింది.
- 16 కొత్త ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు స్థాపించారు. మొత్తం ఈ కాలేజీల సంఖ్య 37 కు, బీఎస్సీ (నర్సింగ్) సీట్ల సంఖ్య 2360 కి పెరిగాయి.



**ప్రసూతి, శిశు సంరక్షణ**

- తెలంగాణలో 97 శాతం ప్రసవాలు ఆరోగ్య కేంద్రాలు/సంస్థల్లో జరుగుతున్నాయి. వీటి ఫలితంగా మాతృ, నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణ ఫలితాలు మెరుగయ్యాయి.
- ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో రాష్ట్రం 79.6 స్కోర్‌ను నమోదు చేసింది. అత్యధిక పనితీరు కనబరిచిన జిల్లాలు 90 శాతం కంటే ఎక్కువ కవరేజ్ కలిగి ఉన్నాయి.
- పోషణ్ అభియాన్ పథకం ద్వారా 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో ఎదుగుదలలో, తక్కువ బరువు ఉండటం, కౌమార దశలో ఉన్న బాలికలు, గర్భిణులు, పిల్లల్లో రక్తహీనతను మొదలైన వాటికి ఈ పథకం ద్వారా పరిష్కరించడంపై దృష్టి పెడుతుంది.
- గిరిపోషణ న్యూట్రి బాస్కెట్ పథకం ద్వారా పోషకాహార లోపంతో బాధపడుతున్న 13,098 గిరిజన మహిళలు, పిల్లలకు ప్రయోజనం చేకూర్చింది.

**సంక్షేమం**

- తెలంగాణ ప్రభుత్వం 6 హామీలు (అభయహస్తం) అమలుకు కట్టుబడి ఉంది. మహాలక్ష్మి పథకం కింద 2023, డిసెంబర్ నుంచి 2025, మార్చి 6 వరకు 149.63 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచిత బస్సు ప్రయాణం పొందారు. దీని ద్వారా మహిళలకు రూ. 5,005 కోట్లు ఆదా అయ్యాయి.
- గృహజ్యోతి పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి నెలా దాదాపు 50 లక్షల గృహాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తుంది.
- కల్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం కింద 2024-25 సంవత్సరానికి (2025, ఫిబ్రవరి నాటికి) రూ. 1241. 43 కోట్లు పంపిణీ చేశారు.

**అడవులు**

- రాష్ట్ర విస్తీర్ణంలో అటవీ విస్తీర్ణం 27,688 చ.కి.మీ విస్తరించి, రాష్ట్ర భౌగోళిక ప్రాంతంలో 24.69 శాతం అటవీ విస్తీర్ణం ఉంది. జాతీయ స్థాయిలో 23.59 శాతం అటవీ విస్తీర్ణం ఉంది.
- రాష్ట్రంలో 9 వన్యప్రాణుల అభయారణ్యాలు, 3 జాతీయ ఉద్యాన వనాలు ఉన్నాయి.
- అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, వన్యప్రాణులను రక్షించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మిషన్ ప్లాస్టిక్ రహిత అమ్రాబాద్‌ను ప్రారంభించింది.

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి**

- తెలంగాణ జనాభాలో 60 శాతం కంటే ఎక్కువ గ్రామాల్లో నివసిస్తున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఓడీఎఫ్ ప్లస్‌గా ఎంపికయ్యింది. దేశంలో తెలంగాణ మొదటి రాష్ట్రంగా ఈ విధంగా ప్రకటితమైంది.
- 2024-25లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 89 శాతం విజయవంతంగా అమలవుతుంది. 2025, జనవరి 25 నాటికి 12 కోట్ల వ్యక్తిగత దినాల లక్ష్యానికి 10.7 కోట్ల వ్యక్తిగత దినాలు పూర్తయ్యాయి.

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకానమీ ఫ్యాకల్టీ
Epitome IAS
అశోక్‌నగర్, హైదరాబాద్
7095606638/39



---

పారిశ్రామిక రంగం

- పరిశ్రమల శాఖకు రూ. 3527

**4వ పేజీ తరువాయి..**

కోట్లు కేటాయించారు. గత బడ్జెట్ కేటాయింపులు రూ. 2732 కోట్లు. గత బడ్జెట్ కంటే రూ. 795 కోట్లు అధికం.

- రాష్ట్ర బడ్జెట్‌లో చేనేత, జౌళిశాఖకు రూ. 371 కోట్లు ప్రతిపాదించారు. దీనిలో బీమా పథకం కింద రూ. 15 కోట్లు కేటాయించారు.

విద్యాశాఖ

- దీనికి కేటాయించిన బడ్జెట్ రూ. 23,108 కోట్లు. గత బడ్జెట్ కంటే రూ. 1816 కోట్లు అదనం.
- పాఠశాల విద్య- రూ. 19,464 కోట్లు
- ఉన్నత, సాంకేతిక విద్య- రూ. 3644 కోట్లు
- తాజా బడ్జెట్‌లో విద్యకు కేటాయించిన నిధుల వాటా- 7.57 శాతం

**తలసరి అప్పు**

- రాష్ట్ర మొత్తం రూ. 7.52 లక్షల కోట్ల రుణాన్ని కలిగి ఉంది. తలసరి రుణ భారం రూ. 2,12,623 కోట్లు.
- ఈ ఏడాది రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) విలువలో 28 శాతం వరకు రుణ భారం ఉన్నట్లు ఆర్థిక శాఖ వివరించింది.
- మొత్తం రుణ భారం రూ. 7.52 లక్షల కోట్లలో ప్రభుత్వం నేరుగా తీసుకున్న రుణం రూ. 4,51,203 కోట్లు ఉంది. మిగిలిన రూ. 3,01,484 కోట్లు పూచీకత్తు (గ్యారంటీ)తో వివిధ ప్రాజెక్టులు, పథకాల కోసం కార్పొరేషన్లు తీసుకున్నాయని వివరించారు.
- ఈ ఆర్థిక సంవత్సరం చివరకు రూ. 8.06 లక్షల కోట్ల రుణాన్ని కలిగి ఉంటుందని అంచనా వేశారు.